# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - వరాళి - ఆదితాళము

ఇదిగో భద్రాద్రి - గౌతమి
అదిగో చూడండి ॥
ముదముతో సీతాముదిత లక్ష్మణులు
కదసి కొలువగా రఘుపతి యుండెడి ॥ ॥ఇదిగో॥

చారు స్వర్ణ ప్రాకార గోపుర
ద్వారములను సుందరమై యుండెడి ॥ ॥ఇదిగో॥

అనుపమానమై యతిసుందరమై
తనరు చక్రమున ధగధగ మెఱసెడి ॥ ॥ఇదిగో॥

కలియుగమందున గల వైకుంఠము
నలరుచునున్నది నయముగ మ్రొక్కుడి ॥ ॥ఇదిగో॥

పొన్నల పొగడల పూబొదరిండ్లను
చెన్నుమీఱగను శృంగారంబగు॥ ॥ఇదిగో॥

శ్రీకరముగ నిల రామదాసుని
బ్రాకటముగ బ్రోచు ప్రభువునివాసము ॥ ॥ఇదిగో॥